క్లుప్తంగా

మెగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు


రక్తదానం చేస్తున్న దాతలు

మణుగూరురూరల్: స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో మొబైల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. మున్సిపాలిటిలోని పాత ఏరియా స్టోర్స్ సమీపాన ఉన్న నేతాజీ సుభాష్‌చంద్రబోస్ క్రీడామైదానంలో నేతాజీ వాకర్స్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలోనూ మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. వేర్వేరుగా నిర్వహించిన ఆయా కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆదప కాలంలో, ప్రమాదాల బారిన పడిన వారికిరక్తదానం చేయడం ద్వారా ప్రాణాపాయం నుండి రక్షించవచ్చన్నారు. రక్తదానం చేసేందుకు ప్రతీ ఒక్కరు ముందడుగు వేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో మొబైల్స్(రిపేరింగ్) అసోసియేషన్ అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, సభ్యులు శ్రీకాంత్, టి.సురేష్, ధర్మ, రవళి రాము, రఫీ, పూర్ణచందర్‌రావు, సద్దాం, నవాబ్, రవికుమార్, సురేష్, భవాని, రాంపూరి, జావిద్ ఖాన్, వంశీ, ప్రసాద్, కృష్ణ, నేతాజీ వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు రామ్మూర్తి, ఎస్.విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్త సంఘాల ఏర్పాటు


కొత్త సంఘాలపై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ వివేక్‌రామ్

దుమ్ముగూడెం: మండల అభివృద్ధి కార్యాలయంలో క్రాంతి విలాస్ మండల సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, సెర్ప్ సీఈఓ ఆదేశాల మేరకు శుక్రవారం ఎంపీడీఓ వివేక్‌రామ్ పర్యవేక్షణలో నూతన సంఘాలను ఏర్పాటు చేశారు. మండలంలోని గ్రామసంఘం సహాయకులు, గ్రామ సంఘాల పాలక వర్గ సభ్యులతో కొత్తగా వికలాంగుల సంఘాలు, కిశోర బాలికల, వృద్ధ మహిళల సంఘాలు, ఇతర సంఘాల్లో చేరని వారిని గుర్తించి సంఘాలలో చేర్చడం గురించి వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మహిళా సంఘాల ఏర్పాటు అవశ్యకత, ప్రభుత్వ పథకాలు సంఘాల సభ్యులకు ఏ విధంగా చేరవేయవచ్చనే అంశంపై సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీయం జూపల్లి జగదీష్, మండల సమాఖ్య అధ్యక్షురాలు కాక విజయశ్రీ, సీసీలు, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీ బీసీలకు వ్యతిరేకం'


మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు అన్నవరపు కనకయ్య

మణుగూరుటౌన్: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం బీసీలకు వ్యతిరేకంగా పనిచేస్తుందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఆరోపించారు. శుక్రవారం స్థానిక శ్రామిక భవన్‌లో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.. బీసీలకు తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం ఉన్నారని లెక్కలు తేల్చి అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపించడం జరిగిందన్నారు. అక్కడున్న కేంద్ర ప్రభుత్వం దానిని పార్లమెంట్‌లో మోదించకుండా కాలయాపన చేస్తోందన్నారు. బీజేపీ బీసీలకు వ్యతిరేకి కాబట్టే ఆ బిల్లు ఇప్పటి వరకు ఆమోదించలేదని ఆరోపించారు. 42శాతం ముస్లింలు ఉన్నారని సాకుతో రిజర్వేషన్‌ని బీజేపీ అడ్డుకుంటోందన్నారు. ఇప్పటికైనా బీసీల అభివృద్ధికోసం బిల్లును ఆమోదించాల్సిందిగా ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో సీపీఎం స్వతంత్రంగానే పోటీ చేస్తుందని, ఆ మేరకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు రమేశ్, నెల్లూరి నాగేశ్వరరావు, గద్దల శ్రీనివాసరావు, సత్రపల్లి సాంబశివరావు, దామల్ల వెంకన్న, పిట్టల నాగమణి, మాచారపు లక్ష్మణరావు, బొల్లం రాజు, ఉప్పతల నర్సింహారావు, పల్లపు నాగేశ్వరరావు, పసునూరి సంజీవరెడ్డి, కొంగ్రు గౌరి, భీమయ్యలతోపాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


బూర్గంపాడు: తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ..


అశ్వారావుపేటరూరల్: సున్నంబట్టి ఆశ్రమ పాఠశాలలో జెండాకు వందనం చేస్తున్న విద్యార్థులు


అశ్వాపురం: భారజల కర్మాగారం ఆధ్వర్యంలో గౌతమీనగర్ కాలనీలో వేడుకలు..


అశ్వారావుపేట: వ్యవసాయ కళాశాలలో జెండాకు వందనం చేస్తూ..

నింగికెగిరిన మువ్వన్నెల జెండా

■ ఊరూవాడా ఏకమై పతాకానికి సెల్యూట్ ■ ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలతో పాటు వీధివీధినా మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. ఈ సందర్భంగా సెల్యూట్ చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


మణుగూరుటౌన్: జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు


భద్రాచలం: స్కౌట్ విద్యార్థుల వద్ద నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న పీఓ రాహుల్


అశ్వారావుపేట: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ


భద్రాచలం: ఎమ్మెల్యే తెల్లం ఆధ్వర్యంలో..


భద్రాచలం: పొదెం వీరయ్య ఆధ్వర్యంలో..


మణుగూరుటౌన్: ఏరియా ఉత్తమ కార్మికులను సన్మానిస్తున్న జీఎం దుర్గం రాంచందర్


గుండాల: జెండా వందనం చేస్తున్న గుండాల తహసీల్దార్


చంద్రుగొండ: కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ సంధ్యారాణి


అన్నపురెడ్డిపల్లి: అటవీ ప్రాంతంలో విత్తనాలు చల్లిన విద్యార్థులు, ఉపాధ్యాయులు


మణుగూరురూరల్: జాతీయ జెండాకు వందనం చేస్తున్న డీఎస్పీ రవీందర్‌రెడ్డి


ములకలపల్లి: తహసీల్ వద్ద తహసీల్దార్ గనియా ఆధ్వర్యంలో..


కరకగూడెం: పద్మాపురంలో జాతీయ జెండా రంగుల్లో చిన్నారుల వేషధారణ


పినపాక: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ గోపాలకృష్ణ


భద్రాచలంటౌన్: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి రాజేందర్


చర్ల: తహసీల్‌లో సెల్యూట్ చేస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్, ఉద్యోగులు


భద్రాచలం: దేవస్థానం కార్యాలయంలో ఈఓ రమాదేవి..


దమ్మపేట: అంకంపాలెం గిరిజన గురుకుల కళాశాలలో విద్యార్థిని నృత్య ప్రదర్శన..


దుమ్ముగూడెం: పర్ణశాల దేవాలయంలో స్వాతంత్ర్య వేడుకలు


మణుగూరుటౌన్: వాసవీక్లబ్ ఆధ్వర్యంలో చీరలు అందుకున్న మహిళలు

కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పించాలి

ములకలపల్లి: విద్యార్థులకు చదువుతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పించాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఉపాధ్యాయులకు సూచించారు. మూకమామిడి శివారులోని ఏకలవ్య పాఠశాలను ఎమ్మెల్యే శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని, దేశ నాయకుల చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. చిన్ననాటి నుండే విద్యతోపాటు సంభాషణా నైపుణ్యాలు అలవర్చుకోవాలని తెలిపారు. తదుపరి ములకలపల్లి రైతువేదికలో రూ.9.5 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతం కమలాపురం ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఇండిపెండెన్స్ డే సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు, మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి, మాజీ ఎంపీపీ మట్ల నాగమణి, కారం సుధీర్, మడకం చిరుమప్ప, గాడి తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.


అన్నపురెడ్డిపల్లి: విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

అన్నపురెడ్డిపల్లి(చంద్రుగొండ): మండలకేంద్రం అన్నపురెడ్డిపల్లిలోని వసతీగృహాలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శుక్రవారం సందర్శించారు. ట్రైబల్ వెల్ఫేర్ ఉమెన్స్ జూనియర్ కళాశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఆయన.. విద్యార్థినులతో మాట్లాడారు. ముందుగా వారికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చదువుల్లో రాణించాలని కోరారు. అనంతరం వంటకాలను పరిశీలించారు. అక్కడ వండిన అన్నం, ఇతర వంటకాలను పరిశీలించి, భోజనం చేశారు.

అధ్వానంగా ఐటీడీఏ రహదారి

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని ఐటీడీఏ రోడ్డు భారీ గుంతలు పడి అధ్వానంగా తయారైంది. ప్రతి రోజూ వందల సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగే ఈ రోడ్డుపై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ దారి సరిహద్దు ఏపీలోని పలు గ్రామాలకు ప్రధాన రహదారి కావడంతో నిత్యం రద్దీగా ఉంటుంది.

ఇప్పటికే భారీగా గుంతలు పడడంతో.. వర్షాలకు గుంతలో నీరు చేరి ప్రయాణికులకు కనిపించడం లేదు. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా రాత్రి సమయాల్లో ద్విచక్రవాహనదారులు గుంతల్లో పడి గాయాలపాలైన ఘటనలు ఉన్నాయి. ఐటీడీఏకు మంత్రులు, జిల్లా స్థాయి అధికారులు వచ్చిపోతున్నప్పటికీ ఈ రోడ్డుకు మాత్రం మోక్షం కలగడంలేదు. ప్రతీ రోజు అధికారులు ఈ రోడ్డులో ప్రయాణిస్తున్నప్పటికీ మరమ్మతులు చేపట్టడం లేదు. ఈ పరిస్థితిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.



గుంతలమయంగా మారిన ఐటీడీఏ రోడ్డు

సీపీఎం ఆధ్వర్యంలో ర్యాలీ


చంద్రుగొండలో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

చంద్రుగొండ: మతోన్మాద శక్తుల నుంచి రాజ్యాంగాన్ని కాపాడుకుందామని పిలుపునిస్తూ.. సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను మారుస్తూ రాజ్యాంగంలోని లౌకికత్వం, సోషలిజం అంశాలను మార్చాలని చూస్తుందని నాయకులు విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పెద్దిని వేణు, ఐలూరి రామిరెడ్డి, భద్రరావు, మిర్యాల మోహన్‌రావు, షేక్ నాగుల్‌మీరా, అబ్దుల్‌రెహమాన్, కాక హనుమంతరావు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం


సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న చైర్‌పర్సన్ సునంద

ములకలపల్లి: పీఏసీఎస్ పాలకవర్గం గడువు మరో 6 నెలల పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. స్థానిక సొసైటీలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్‌పర్సన్ నడిపల్లి సునంద క్షీరాభిషేకం చేశారు. సీఈఓ కుంచారపు శ్రీనివాస రావు, డైరెక్టర్లు అనుమల సత్యనారాయణ, చీకటి ప్రకాశ్, దేవభక్తిని చిట్టిబాబు, గంగవరపు సుధాకర్, మాజీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు కరుటూరి కృష్ణ, పువ్వాల మంగపతి, వివిధ పార్టీల నాయకులు నరాటి ప్రసాద్, తేళ్ల చెన్నయ్య, పుష్పాల చందర్‌రావు, కొండవీటి రాజారావు పాల్గొన్నారు.

చెట్టెక్కిన సూచిక బోర్డు!

అశ్వారావుపేటరూరల్: మండలంలోని అనంతారం గ్రామం వద్ద ఉన్న డబుల్ ఇళ్ల కాలనీ దగ్గర సుమారు రెండేళ్ల క్రితం ఊరు పేరును సూచించే బోర్డును ఏర్పాటు చేశారు. అయితే ఈ సూచిక బోర్డు కాస్తా చెట్టెక్కింది.

గ్రామ శివారులో రాకపోకలు సాగించే వారికి ఆ గ్రామ పేరు తెలిసేందుకు ఐరన్ స్టాండ్‌కు బోర్డును ఏర్పాటు చేయగా.. ఈ స్టాండ్ కాస్తా విరిగిపోవడంతో బోర్డు కింద పడింది. నెలలు గడుస్తున్న అధికారులు తిరిగి బోర్డును ఏర్పాటు చేయకపోవడంతో కింద పడిన ఉన్న బోర్డును కొంతమంది గ్రామస్తులు రోడ్డు పక్కనే ఉన్న ఓ చెట్టుకు పెట్టారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని సూచిక బోర్డును తిరిగి ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.


రోడ్డు పక్కన ఉన్న చెట్టుపై వాలిన సూచిక బోర్డు

విద్యార్థులకు బహుమతులు అందజేత

అశ్వారావుపేటరూరల్: స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం పలు పాఠశాలల్లో విద్యార్థులకు, నోట్ పుస్తకాలు, ప్రోత్సాహక బహుమతులు అందించారు. మండలంలోని నారంవారిగూడెం కాలనీ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో 60 మంది విద్యార్థులకు గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ గేదల సురేష్ నాయుడు ఆధ్వర్యంలో ఉచితంగా నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. అలాగే మండలంలోని గుమ్మడవల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది పదోవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో నగదు బహుమతి అందజేశారు.

కార్మికులకు సౌకర్యాలు కల్పించాలి

దుమ్ముగూడెం: ప్రభుత్వం కార్మికులకు చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని, అధికారంలోకి వచ్చే ముందు కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే.రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ములకపాడు వైయస్ భవన్‌లో గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ (సీఐటీయూ), ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో నరేష్ అధ్యక్షతన జరిగిన మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం కార్మికులతో అనేక సేవలు చేయించుకుంటు శ్రమకు తగ్గ వేతనాలు ఇవ్వట్లేదని, చాలీచాలి వేతనాలు ఇస్తూ శ్రమ దోపిడీ చేస్తోందని అన్నారు. సుప్రీంకోర్టు కాగు నివేదిక కార్మికులకు కనీస వేతన రూ.26వేలు ఇవ్వాలని కోర్టులు చెబుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం సరైంది కాదని అన్నారు. కార్మికులకు ప్రతి నెల నెల మొదటి వారంలో జీతాలు ఇవ్వాలని కనీస వేతన రూ.26 వేలు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా, రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మహాసభలో గ్రామపంచాయతీ,ఆశ రంగాల నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.పద్మ, రంగాల అధ్యక్ష కార్యదర్శులు శిరోమణి, భవాని, రామకృష్ణ, వెంకటేష్, నర్సు, చిన్నక్క, భాగ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.


సీఐటీయూ మహాసభలో మాట్లాడుతున్న ఏజే రమేష్